జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 82 | శుక్రవారం 15 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## ఆత్మనిర్భర భారత్‌కు ఆపరేషన్ సిందూర్ ప్రతీక



న్యూఢిల్లీ, ఆగస్టు 14: రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్‌కు ఆపరేషన్ సిందూర్ ఒక ప్రతీక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శుక్రవారం 79వ భారత స్వాతంత్ర దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాద దాడి అనంతరం భారత్ ఐక్యతతో స్పందించిందన్నారు. దేశాన్ని విభజించే శక్తులపై భారత్ ప్రతిస్పందనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. దేశ పౌరుల రక్షణ కోసం.. ప్రతీకారం తీర్చుకోవడానికి మనం ఏ మాత్రం వెనుకాడబోమనేందుకు ఇది నిదర్శనమని స్పష్టం చేశారు. భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రపంచం గుర్తించిందని చెప్పారు. అందుకు ఆపరేషన్ సిందూర్ ద్వారా మనం సరైన మార్గంలోనే వెళ్లామన్నారు.ఇక పెహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్య, పూర్తిగా అమానుషమని ఆమె అభివర్ణించారు. గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవాలను దేశంలోని ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో భారత్.. ప్రపంచంలోనే ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ముర్ము తెలిపారు.

## గోల్కొండకు త్రివర్ణ శోభ, పంద్రాగస్టుకు భారీ ఏర్పాట్లు



హైదరాబాద్ : స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గోల్కొండ కోటను సందర్శించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఉన్నత అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు.

**గోల్కొండ కోటలో ముఖ్య కార్యక్రమాల సమీక్ష**

చారిత్రక గోల్కొండ కోటలో ముఖ్యమంత్రిచే జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసుల గౌరవ వందనం అలాగే అభివృద్ధి సంక్షేమ పథకాల సందేశం తదితరాంశాలపై చర్చించారు. అతిధులకు ఎక్కడ కూడా ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా వేడుకలు అత్యంత ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించబడాలని, ముఖ్యంగా ప్రోటోకాల్, భద్రత, ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

**పోలీసు సిబ్బందికి పతకాలు మరియు మార్చ్ పాస్ట్ సమీక్ష**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతిభావంతమైన పోలీసు సిబ్బందికి పతకాలు ప్రదానం చేసే కార్యక్రమం, గార్డ్ ఆఫ్ ఆనర్, మార్చ్ ఫాస్ట్ తీరును సమీక్షించారు.

**వర్షాల ఏర్పాట్లు**

వాతావరణ సూచనల ప్రకారం వర్షాల నేపథ్యంలో ముందస్తుగా ప్రాధాన్యత ఇవ్వాలని, వాటర్ ప్రూఫ్ షెడ్లు, మెడికల్ క్యాంపులు, గ్యాలరీలు, సీటింగ్ కెపాసిటీ, బారికెట్స్ అలాగే వాటర్ ప్రూఫ్ జనరేటర్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్స్, ఎల్ఈడి స్క్రీన్ల ఏర్పాట్లపై సంబంధిత అధికారులు సీఎస్‌కి వివరించారు. ప్రోటోకాల్ తప్పక పాటించాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, ఈ ప్రాంతంలో ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అవసరమైన సదుపాయాలపై ఆదేశాలు**

వేడుకల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి అందుబాటు, పారిశుద్ధం, వైద్య సిబ్బంది, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు అందుబాటులో ఉండాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు.

**సమావేశంలో పాల్గొన్న అధికారులు**

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, డిజిపి డాక్టర్ జితేందర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఅండ్ పిఆర్ కమిషనర్ హెచ్. ప్రియాంక, అదనపు డీజీపీ మహేష్ భగవత్, సంజయ్ కుమార్ జైన్, అదనపు పోలీస్ కమిషనర్ (లా ఆర్డర్) వి.ఎస్. మాన్, డిజి ప్రిజన్స్ సౌమ్య మిశ్రా, డిజి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, ప్రోటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, విద్యుత్, జిహెచ్ఎంసి, ప్రోటోకాల్, రెవెన్యూ, హెచ్ఎండిఏ, సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఎమ్మెల్సీ కవిత..



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కలువనున్నారు. శుక్రవారం మధ్యాహ్నాం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌కు కవిత చేరుకోనున్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం కవిత చిన్న కుమారుడు ఆర్య అమెరికాకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ దంపతుల ఆశీర్వాదం కోసం ఫాంహౌస్‌కు కవిత కుటుంబ సభ్యులు వెళ్లనున్నారు.

అయితే.. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ లీక్ తర్వాత కవితను కేసీఆర్, కేటీఆర్‌లు దూరం పెట్టారన్న సంగతి తెలిసిందే. ఆ తరువాత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ సమయంలో ఫాంహౌస్‌కు కవిత వెళ్లింది. అనంతరం వారితో ఎలాంటి సంప్రదింపులు జరగపలేదు. అదే సమయంలో జాగృతి యాక్టివిటీ స్పీడ్ పెంచింది కవిత. ఈ నేపథ్యంలో కేసీఆర్‌తో కవిత కుటుంబ సభ్యుల భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు




హైదరాబాద్: ఆగస్టు 15న భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుంచి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి 79 ఏళ్లు గడిపోయాయని పేర్కొన్నారు. త్యాగనిరతితో ఎందరో అమరవీరులు, దేశభక్తులు చేసిన ఆత్మార్పణలు మహోన్నతమైనవని కేసీఆర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను కేసీఆర్ స్మరించుకున్నారు.స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు. అహింసా పద్ధతిలో నడిచిన దేశ స్వాతంత్ర్య పోరాట కార్యాచరణ స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఇమిడి ఉందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. జాతి ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం చేసిన త్యాగాలు స్వాతంత్ర్యానంతర భారతదేశంలో స్వార్థ రాజకీయాల కోసం దుర్వినియోగం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య భారతంలో ప్రత్యేక రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ.. పదేళ్ల అనతి కాలంలోనే ఆదర్శంగా నిలవడం గర్వంగా ఉందని కొనియాడారు. అమరుల త్యాగాలను గౌరవించుకుంటూ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకు అందించి, దేశ సమగ్రాభివృద్ధికి దోహదం చేసిన నాడే దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరింత ఇనుమడిస్తాయని కేసీఆర్ స్పష్టం చేశారు.

## తల్లిపాలవంటి మాతృభాష జాతి సంస్కృతికి ప్రతీక- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరబాద్ (నాంపల్లి) : మాతృభాష తల్లిపాలంతటి ప్రాముఖ్యత గలదని, మాతృభాష పరస్పరం సంభాషణల కోసమేకాదు జాతి సాంస్కృతికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర గవర్నరు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అందుకే జాతీయ నూతన విద్యావిధానంలో ప్రాథమికస్థాయి వరకు విద్యార్థులకు మాతృభాషలో బోధనకు ప్రాధాన్యం ఇచ్చిందంటూ ప్రతీఒక్కరూ విధిగా మాతృభాషలో వ్రాయడం, చదవడం అభ్యసించాలని, మాతృభాషలోనే మాట్లాడుకోవాలని, ప్రతీ ఇల్లు మాతృభాష పాఠశాల కావాలని సూచించారు.

**మండలి వెంకట కృష్ణారావు సేవల ప్రశంస**

ప్రముఖ గాంధేయవాది, పేదబడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసేవకుడు, మహోన్నత రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు మాతృభాషకు చేసిన సేవలు అనితరసాధ్యమన్నారు. 1977లో ఏపి ఏర్పడిన భయంకర ఉప్పెన సమయంలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్.. పోరాడితే అరెస్టులా..!



హైదరాబాద్, ఆగస్టు 14:(తెలంగాణ స్ఫూర్తి) ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు.రైతుల చేతులకు సంకెళ్లు వేసి.. వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## మెడికల్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం

వేములవాడ టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యో తి): దేశంలోనే తెలంగా ణ రాష్ట్రం మెడికల్‌హబ్ గా మారిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అ న్నారు. పట్టణంలోని ఎ మ్మెల్యే క్యాంపు కార్యల యంలో 40మంది లబ్ధిదారులకు సీఎం సహా య నిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమం త్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి ప్రజారోగ్య భద్రతపై ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో సీఎం సహాయనిధి, ఎల్‌వోసీల ద్వారా ఇప్పటివరకు రూ.22కోట్ల పైచిలుకు మం జూరు చేసినట్లు చెప్పారు.

## నారాయణఖేడ్ టు శ్రీశైలం శ్రావణమాసం స్పెషల్ టూర్ ప్యాకేజీ ఏర్పాటు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం లో గురువారం రోజున నారాయణ ఖేడ్ డి పో మేనేజర్ మాట్లాడుతూ నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు శుభవార్త. ఈ శ్రావణమాసం సందర్భంగా నారాయణఖేడ్ టు శ్రీశైలం స్పెషల్ టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు రెండు రోజుల ప్రయాణం ఉంటుందని( సూపర్ డీలక్స్ బస్సు ) కేవలం 1700 రూపాయలు మాత్రమే. ఈ బస్సులను ఉపయోగించుకోవాలని డి ఎం మల్లేశం తెలిపారు అవసరమైతే ప్రతి రోజు తిపడానికి కూడా సిద్ధంగా ఉన్నామని 30 మంది ప్రయాణికులు ఎక్కడ ఉన్నచో మీ వద్దకి బస్సు పంపడానికి మేము సిద్ధంగా ఉన్నాము. తేదీ 17. 08.25. ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు మంగళ పేట్ బస్టాండ్ నుండి బస్సు బయలుదేరబడును. సాయంత్రం 6 గంటల వరకు శ్రీశైలం . అక్కడి నుండి దర్శనం తర్వాత మరుసటి రోజు సోమవారం18. తారీకు రాత్రి వరకు నారాయణఖేడ్ తిరిగి చేరుకోబడును ప్రయాణికులు భక్తులు ప్రజలు ఈ బస్సును ఉపయోగించుకోవాలని డిఎం గారు తెలిపారు. త్వరగా టికెట్ రిజర్వేషన్ చేసుకోవాలని డిఎం గారు తెలిపారు ఏదైనా వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959223170. లేదా 9441071134. 9676667703 సంప్రదించగలరు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..

### హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14ఆగస్టు హద్నూర్ ఎస్ఐ మరియు సిబ్బంది తో గురువారం తెల్లవారుజామున పెట్రోలింగ్ సమయంలో %వీఎ 18ఞ% 8888 నంబర్ గల టవేరా వాహనాన్ని తనిఖీ చేయగా, రేషన్ బియ్యం బస్తాలు బయటపడ్డాయి.డ్రైవర్ సునీల్ కూమార్, బీదర్ జిల్లా వాసి, లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొని కర్ణాటక లో అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు.తెలంగాణ ప్రభుత్వాన్ని,పేద ప్రజలను మోసం చేస్తూ అక్రమంగా తరలిస్తున్న డ్రైవర్ పై కేసు నమోదు చేసి బియ్యాన్ని దిగ్వాల్ %ూవీజ% సెంటర్ కు తరలించినట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ తెలిపారు.అనంతరం ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఆఫీసులో హెల్ప్ లైన్ ఏర్పాటు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డివిజన్ లో భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. గురువారం మాట్లాడుతూ.. అధిక వర్షాలు వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే సత్వర పరిష్కారం, సహాయం అందడానికి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. దీంతో ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే తక్షణ సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. కావున సబ్ డివిజన్ పరిధిలో వర్షాల వల్ల ఏ సమస్యలు తలెత్తిన వెంటనే 9550375297,9177324845 నంబర్లను సమాచారం ఇవ్వాలని దీంతో త్వరి తగతిన సమస్యను పురస్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## నారాయణఖేడ్ మండల కేంద్రంలో హర్ ఘర్ తీరంగా ర్యాలీ



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ ఆధ్వర్యంలో బీజేపీ హర్ ఘర్ తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ మాట్లాడుతూ యువతలో జాతీయత, దేశభక్తి పెంపొందించాలని, దేశ ఐక్యతలో భాగంగా దేశాన్ని గౌరవించాలని,పేద, ధనికులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు.ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించడానికి, భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మరింత ఘనంగా జరుపుకోవడానికి ఈ ర్యాలీ దోహదపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ అశోక్ గౌడ్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్,మేకల జ్ఞానేశ్వర్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, లోకేష్,భూంరాజ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవాలి.





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14ఆగస్టు మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పరిధిలోని

జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండెందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అల్లాదుర్గం సిఐ రేణుకా,ఎస్ఐ ఎస్ఐ శంకర్ మరియు సిబ్బంది తో తనిఖీలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని హెూటళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్స్, బస్సులు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో పోలీసు బలగాలు తనిఖీలు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేయడం జరుగుతుందని సిఐ రేణుకా పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించగలరని సూచించారు.ఈ సందర్భంగా అల్లాదుర్గం సిఐ రేణుకా ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తారా కళాశాలలో హర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం




సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 14 ఆగస్టు సంగారెడ్డి జిల్లా తార కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు.

నేటి యువత మరియు ప్రజలలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా స్వాతంత్ర పోరాటంలో అశువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ భారతీయ జెండా విశేషాలు మరియు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల జీవిత చరిత్రలను నేటి యువతకు అందించాలనే ఉద్దేశ్యంతో హర్గర్థిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులలో జాతీయ సమైక్యతను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భారతీయ స్వాతంత్ర సమర విశేషాలను జాతీయ జెండాకు సంబంధించిన అంశాలను వివరంగా తెలియజేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతకు కృషిచేసి భారతదేశాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్సీసీ క్యాటట్లు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## అబద్ధమే ట్రంప్ ఆయుధం

నికోలో మాకియవెల్లి (1469–1527), పాలకుడు కానప్పటికీ, తన 'ది ప్రిన్స్' పుస్తకంలో పాలకులు రాజ్య స్థిరత్వం కోసం వ్యూహాత్మకంగా మోసం చేయవచ్చునని సలహా ఇచ్చాడు. క్లియోపాత్రా మోసపూరిత దౌత్యంలో ప్రసిద్ధి చెందింది. నీరో చక్రవర్తి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, ప్రత్యర్థులను తొలగించడానికి అబద్ధాలను ఉపయోగించాడు. ఇంగ్లాండ్‌కు చెందిన మొదటి ఎలిజబెత్ రాణి దౌత్యంలో వ్యూహాత్మక మోసం వాడటంలో పేరు పొందింది. సోవియట్ నాయకుడు స్టాలిన్ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి తప్పుడు ప్రచారాన్ని, సమాచారాన్ని ఉపయోగించాడు. ఇలా చరిత్రలో చాలా మంది పాలకులు రాజకీయ లక్ష్యాలను సాధించడానికి మోసపూరితంగా ప్రవర్తించారని చరిత్రకారులు రికార్డు చేశారు. ఈ క్రమంలోకి చక్కగా ఒదిగిపోయే నాయకుడు, వీరికి వర్తమానంలో వారసుడు ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.అమెరికా రాజకీయ చరిత్రలోనే అతి ఎక్కువ తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన నాయకుడిగా ట్రంప్‌ను పత్రికలు, పరిశోధకులు గుర్తించారు. ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలంలో 30,573 తప్పుదారి పట్టించే వాదనలు చేశారని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక నమోదు చేసింది. అంటే రోజుకి సగటున 21 కంటే ఎక్కువ తప్పుడు వ్యాఖ్యలు అన్నమాట. సీఎన్ఎన్ రికార్డుల ప్రకారం ట్రంప్ ఒక్క ఇంటర్వ్యూలోనే 32 తప్పుడు వాదనలు, ఒక ప్రసంగంలోనే 18 తప్పుడు వాదనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆయన తప్పుడు వ్యాఖ్యలు ప్రధానంగా ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగాల పెరుగుదల, తయారీ రంగం విస్తరణ వంటి విషయాలలో కనిపించాయి. ఉదాహరణకు, చైనాపై విధించిన సుంకాలను "చైనా చెల్లిస్తోంది" అని మళ్ళీ మళ్ళీ చెబుతూ వచ్చాడు. కానీ వాస్తవానికి ఆ భారాన్ని అమెరికా దిగుమతిదారులే మోశారని అధ్యయనాలు నిరూపించాయి. అలాగే, తయారీ రంగంలో రికార్డు స్థాయిలో వృద్ధి జరిగిందని, కోట్ల ఉద్యోగాలు సృష్టించానని చెప్పినా, గణాంకాలు దీనికి విరుద్ధం. కరోనా సమయంలో కూడా ట్రంప్ తప్పుడు వ్యాఖ్యాల ప్రభావం తీవ్రంగా కనిపించింది. కోవిడ్ తీవ్రతను తక్కువ చేసి చూపుతూ, దానిని సాదాసీదా ఫ్లూతో పోల్చాడు. మరణాల శాతం తక్కువగా ఉందని చెప్పాడు. 2020 ఎన్నికల ఫలితాలపై ఆయన చేసిన తప్పుడు ఆరోపణలు అమెరికాలో విస్తృతమైన అపోహలను సృష్టించాయి. ఎన్నికల్లో మోసం జరిగిందని మళ్ళీ మళ్ళీ చెబుతూ వచ్చినా– అన్ని చట్టపరమైన పరిశీలనలు, కోర్టు తీర్పులు ఆ ఆరోపణలను ఖండించాయి. వలసదారులు, నేరాల గణాంకాల గురించి కూడా ఆయన అనేక వ్యాఖ్యలు వాస్తవానికి విరుద్ధంగా, రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి.ప్రభుత్వ సంస్థల నమ్మకాన్ని దెబ్బతీయడంలో కూడా ట్రంప్ పద్ధతి ప్రత్యేకం. తన వాదనలకు విరుద్ధంగా గణాంకాలు చెప్పిన ఫెడరల్ అధికారులను విమర్శించడం, లేదా తొలగించడం, తనకు ప్రతికూలమైన డేటాను "నకిలీ" అని పిలవడం చేశారు. పరిశీలకులు దీన్ని "ఫైర్‌హోసింగ్" అంటున్నారు. అంటే తప్పుదారి పట్టించే సమాచారాన్ని పెద్ద ఎత్తున, వేగంగా, నిరంతరాయంగా వెల్లువెత్తించి, ప్రజల విమర్శనాత్మక ఆలోచనను చంపివేయడం. దీనివల్ల వాస్తవం ఏమిటో నిర్ధారించడం కష్టమవుతుంది. ఈ శైలి ఇప్పుడు ట్రంప్ రెండవసారి అధ్యక్షుడైన తరువాత మరింత తీవ్రస్థాయిలో నడుస్తోంది. ఆర్థిక వ్యవస్థ, ఔషధ ధరలు, రాజకీయ విజయాలు వంటి అనేక అంశాల్లో తప్పు అని తేలిన వాదనలనే ఆయన తిరిగి తిరిగి చెబుతున్నాడు. ఈ తప్పుడు వ్యాఖ్యలు మీడియా, ప్రభుత్వ సంస్థలు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకాన్ని క్రమంగా దెబ్బతీసి, అమెరికా రాజకీయ సంభాషణనే మౌలికంగా మార్చేశాయి.వర్తమాన కాలాన్ని సత్యానంతర కాలం అంటున్నారు. ఇందులో వాస్తవాల కంటే భావోద్వేగాలు, వ్యక్తిగత నమ్మకాలు ఎక్కువగా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ పరిస్థితిలో, స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నా కూడా, తమ భావాలకు లేదా అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్న విషయాలనే ప్రజలు ఎక్కువగా నమ్ముతారు. పక్షపాతపూరిత వార్తా మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారం మరింత విస్తరిస్తుంది. ఈ మధ్యకాలంలో సత్యానంతరత గురించి అనేక పుస్తకాలు, అధ్యయనాలు వచ్చాయి. అన్నీ కూడా ట్రంప్‌నే ఉదాహరణగా చూపించటం గమనార్హం.ట్రంప్ చెప్పిన, చెపుతున్న అబద్ధాలకు అంతులేదు. గాజా గురించి మాట్లాడుతూ "నేను అక్కడికి వెళ్లాను, అది చాలా సంక్లిష్ట ప్రదేశం" అన్నాడు. అయితే, ఆయన గాజాకు ఎప్పుడూ వెళ్లినట్టు ఎలాంటి ఆధారాలూ లేవు. ఏ రికార్డులూ ట్రంప్ గాజా ప్రయాణాన్ని నిర్ధారించలేదు. ఎందుకంటే అసలు అలాంటి ప్రయాణం జరగనేలేదు. సీఎన్ఎన్ లాంటి వార్తా సంస్థలు దాన్ని తప్పుడు ప్రచారంగా కొట్టివేశాయి. అలాగే, "హమాస్ దాడులు అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బుతో జరిగాయి" అనీ, "బైడెన్ ప్రభుత్వమే ఇందుకు కారణం" అనీ ట్రంప్ అన్నాడు. ఈ వాదన పూర్తిగా తప్పు. ఈ నిధులు ఇరాన్‌కు మానవతా సహాయం రూపంలో (ఆహారం కోసం, మందులు కోసం) ఇచ్చినవి, సైనిక ప్రయోజనాల కోసం కాదు. గాజాకు పంపిన ఆహార సరఫరాలను హమాస్ దొంగిలించి, అమ్మేస్తోందని కూడా ట్రంప్ ఆరోపించాడు. అయితే అమెరికా ప్రభుత్వ నివేదికల్లో దీనికి ఎలాంటి ఆధారాలు లభించలేదు. గాజాలో పెద్ద సంఖ్యలో పౌరుల మరణాలకు ఇజ్రాయెల్ కారణమని ట్రంప్ అన్నట్లు ఒక వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయింది. కానీ ఇది కృత్రిమ మేధ ద్వారా తయారు చేసిన నకిలీ వీడియో అని తరువాత బయటపడింది. ట్రంప్ అలాంటి వ్యాఖ్య చేసిన రికార్డు ఎక్కడా లేదు. అంతకంటే ముఖ్యంగా, ఇజ్రాయెల్–హమాస్ కాల్పుల విరమణకు తానే ప్రధాన కారణమని ప్రచారం చేసుకున్నాడు.

# అధికారులపై ఆగ్రహం




డీఆర్సీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. చిత్రంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, యార్లగడ్డ వెంకట్రావు, శ్రీరాం తాతయ్య, తంగిరాల సౌమ్య

వాడివేడిగా డీఆర్సీ సమావేశం

అధికారుల పనితీరుపై భగ్గుమన్న ప్రజాప్రతినిధులు

పనితీరు మార్చుకోవాలని ఘాటుగా హెచ్చరికలు

ప్రజాభివృద్ధి కోసం మెరుగైన పనితీరు కనబర్చండి

జిల్లా అధికారులకు ఇనచార్జి మంత్రి సత్యకుమార్ దిశానిర్దేశం

విజయవాడ సిటీ, ఆగస్టు 14(సందేశం టైమ్స్): 'అధికారుల పనితీరు ఏమాత్రం బాలేదు. విజయవాడ నగరంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీనికి సంబంధించి డీపీఆర్ తయారు చేయాలని సూచించినా ఇప్పటి వరకు ఆ పని చేయలేకపోయారు. గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు మంజూరైన నిధులు ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లిపోతున్నాయి. పీఎం సూర్యఘర్ పథకానికి విద్యుత శాఖ అధికారుల నిబంధనలే అడ్డుగా మారుతున్నాయి. నీటిపారుదల ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో జీవో 30 మరుగున పడింది. రైతులను ఎరువుల కొరత వేధిస్తోంది. ల్యాండ్ సీలింగ్ రికార్డులు నేటికీ కృష్ణాజిల్లాలోనే ఉన్నాయి, వాటిని ఎన్టీఆర్ జిల్లాకు తీసుకురావడంలో విఫలమవుతున్నారు.' ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశంలో నగర, జిల్లా యంత్రాంగాలపై ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ అధ్యక్షతన నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సమావేశంలో ఏకరువు పెట్టారు.

# అన్నదానంలో అపూర్వం..

# సింహాచలం ఆలయంలో నిత్యాన్న ప్రసాదం



దాతల సహకారంతో 36 ఏళ్లుగా సాగుతున్న వైనం

' ప్రతిరోజూ సుమారు 3 వేల మందికి భోజనం

' రూ.36.45 కోట్లకు చేరిన అన్నదాన విరాళాలు

సింహాచలం ఆగస్టు 14(సందేశం టైమ్స్): అన్ని దానాల్లోకి అన్నదానం మేలు అన్న ఆర్యోక్తిని సింహాచలంలోని వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఉద్యోగులు 36 ఏళ్ల కిందట నిజం చేశారు. రూ.50 వేలను విరాళంగా సమర్పించి పెద్దమనసుతో నిత్యాన్న ప్రసాద పథకానికి అంకురార్పణ చేశారు. ఈ క్రమంలో 1989 ఆగస్టు 24న అప్పటి దేవస్థానం ఈవో నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రారంభమైన పథకం నేటికీ అప్రతహితంగా సాగుతూ భక్తుల మన్ననలు అందుకుంటోంది.

అప్పన్న దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో దేవస్థానం ఉద్యోగులు మంచి మనసుతో ప్రారంభించిన అన్నప్రసాద పథకానికి అనేకమంది దాతలు నిరంతర సహాయ సహకారాలు అందిస్తున్నారు. దాంతో 2014లోని హుద్ హుద్, 2021లోని కరోనా వంటి ప్రకృతి విపత్తుల వేళ దేవస్థానం అధికారులు నిత్యాన్న ప్రసాద పథకం కింద ఉడతా భక్తిగా వేలాది మందికి పులిహోర, కదంబం, దద్దోజనం, పులిహోర వంటి ప్రసాదాలను ప్యాకెట్లుగా చేసి బాధితులకు అందజేశారు.

రోజుకు 3 వేలమందికి

పథకం ప్రారంభించిన మొదట్లో ప్రతిరోజూ 200 మందికి మాత్రమే అన్నప్రసాదాన్ని అందించగా, ప్రస్తుతం ప్రతిరోజు కనీసం మూడువేల మంది భక్తులకు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గరిష్ఠంగా ఐదువేల మందికి అన్నప్రసాదాన్ని మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ప్రతిరోజు రెండువందల మందికి అన్నప్రసాదాన్ని రుచికరంగా వండి వడ్డిస్తున్నారు. ఈ పథకానికి రూ.లక్షకు పైగా విరాళం సమర్పించిన దాతలను మహారాజ పోషకులని, రూ.50వేలు, అంతకంటే ఎక్కువ విరాళం ఇచ్చిన వారిని రాజపోషకులని, రూ.10వేలు అంతకంటే ఎక్కువ విరాళాలు సమర్పించిన వారిని పోషకులని వ్యవహరిస్తారు. దాతలకు నగదు రశీదుతోపాటు డోనార్ కార్డును అందజేస్తారు. డోనార్ కార్డుతో దాత కుటుంబసభ్యులకు ఏడాదిలో ఒకరోజు స్వామివారిని ఉచితంగా దర్శనం చేసుకునేందుకు వీలు కల్పిస్తారు. విరాళం అందజేసిన రోజున స్వామి దర్శనంతోపాటు శేష వస్త్రం, వేదాశీర్వచనాలు, ప్రసాదాలను అందజేస్తారు. భకులు కోరిన రోజున ఏడాదికి ఒకసారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేస్తారు. వారు అందించిన విరాళంపై వచ్చే వడ్డీతో భక్తులకు అన్నప్రసాదం అందిస్తారు. ప్రతిరోజు అన్నప్రసాద భవనం ముందు బోర్డుపై ఆరోజు దాతల పేర్లను రాస్తారు.

# విద్యుత సమస్యలపై ధర్నా

## ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్థులు



బ్రహ్మసముద్రం ఆగస్టు 14(సందేశం టైమ్స్): 'మా ప్రాంతంలో అనేక కరెంటు స్తంభాలు ఒరిగి.. కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. కరెంటు వైర్లు పాతవి కావడంతో తెగిపడుతున్నాయి. ఈ సమస్యలు పరిష్కరించాలని చాలాసార్లు అధికారులను కోరాం. అయినా వారు పట్టించుకోవడం లేదు.' అని మండలంలోని చెలిమేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు వాపోయారు. దీంతో వారు మండల కేంద్రంలోని విద్యుత అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఇటీవల విద్యుత తీగలు తెగిపడటంతో ఓ పెంపుడు కుక్క చనిపో యిందన్నారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంద న్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకె ళ్లానా వారు పట్టించు కోవడం లేదని వాపోయారు. మండల విద్యుత అధికారి మధ్యాహ్నం ఒంటి గంట అయినా కార్యా లయానికి రాకపోవడంతో వెనుదిరిగారు.

# కుండపోత

కాల్వలా మారిన గణపవరం-ఏలూరు రహదారి

జిల్లావ్యాప్తంగా స్తంభించిన జన జీవనం

భీమవరం టౌన్, ఆగస్టు 14(సందేశం టైమ్స్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా బుధవారం జిల్లావ్యాప్తంగా కుండపో తగా వర్షాలు కురిశాయి. గురువారం నుంచి అల్పపీడన ద్రోణి బలపడి, వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో రాబోయే 48 గంటల్లో ఈదురు గాలులతోపాటు, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తోం ది. మధ్యాహ్నం 3 గంటల నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మబ్బులు, మేఘాలు పట్టి రాత్రి 11 గంటల వరకు ఏకధాటిగా వర్షం కురుస్తూనే వుంది. ఈ కారణంగా పల్లపు ప్రాంతాలు జలమయం అ య్యాయి. డ్రెయిన్లలో నీరు రోడ్లపైకి చేరుతోంది. పెళ్ళిళ్ల సీజన్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వర్షానికి విద్యుత్ సర ఫరా నిలిచిపోయింది. ఇప్పటి వరకు ఉక్కబోత, ఎండతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజానీకానికి బుధవారం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. అయితే పాఠశాలల నుంచి పిల్లలు, ఆఫీసుల నుంచి ఉద్యోగులు ఇళ్లకు చేరేందుకు ఇబ్బందులు పడ్డారు.

# కైకలూరు, నియోజకవర్గాన్ని..కృష్ణాలో విలీనం చేయండి

**ఎమ్మెల్యే కామినేనికి వినతి**

**మంత్రి అనగానికి రాతపూర్వక లేఖ**




కైకలూరు, ఆగస్టు 14(సందేశం టైమ్స్):జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం ప్రతిపాదనలు స్వీకరించడంతో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున డిమాండ్ వినిపిస్తోంది. 2022లో అప్పటి వైసీపీ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా జిల్లాల విభజన ఇష్టానుసారంగా చేయడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అప్పటి నాయకులు దీనిపైన ఎలాంటి ఆలోచనలు చేయక పోవడం రానున్న రోజుల్లో కైకలూరు నియోజకవర్గానికి ఎదురయ్యే కష్టనష్టాలను బేరీజు చేయకుండా వదిలివేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మరలా జిల్లాల పునర్విభజనకు శ్రీకారం చుట్టడంతో కైకలూరు నియోజకవర్గంలోని ప్రజలు డిమాండ్ తెరపైకి తీసుకొచ్చారు. నియోజకవర్గం లోని కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు ఉన్నాయి. వీటిలో ముదినేపల్లి మండలం గుడివాడ అత్యంత సమీపంగా ఉండడంతో ఆ మండలంలోని ప్రజలు, రైతులు ముందు నుంచి కృష్ణాలో విలీనం చేయాలనే వాదన బలంగా వినిపిస్తూ వచ్చారు. ప్రస్తుతం మరోసారి ముదినేపల్లి మండలంతో పాటు నియోజక వర్గంలోని మిగిలిన మూడు మండలాల ప్రజలు కృష్ణాలో విలీనం చేయాలనే డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా బుధవారం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడిగా ఉన్న మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ ద్వారా సమాచారాన్ని ఇవ్వడమే కాకుండా రాత పూర్వకంగా లేఖను పంపించారు. ఎమ్మెల్యే సిఫార్సు ఉండడం, ప్రజల డిమాండ్ మేరకు ప్రభుత్వం ఖచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణాలో విలీనం చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తు న్నారు.

# ఉంచుతారా?.. పంపిస్తారా?

**సీతంపేట ఐటీడీఏ కార్యాలయం**

**సీతంపేట ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో బదిలీపై ఉత్కంఠ**

**ఇంతవరకు యశ్వంత్‌కుమార్‌రెడ్డికి పోస్టింగ్ ఇవ్వని వైనం**

**రెగ్యులర్ పీవోగా ఆయనకే బాధ్యతలు?**

**ఏక్షణమైనా ఉత్తర్వులు వెలువడే అవకాశం**



సీతంపేట ఆగస్టు 14(సందేశం టైమ్స్): సీతంపేట ఐటీడీఏ రెగ్యులర్ పీవోగా ఎవరిని నియమిస్తారనే దానిపై ఇంతవరకు స్పష్టత లేదు. పాలకొండ సబ్‌కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి గత ఏడాది సెప్టెంబర్‌లో ఐటీడీఏ పీవోగా ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. సుమారు 11నెలల పాటు సబ్‌కలెక్టర్‌గా, ఇన్‌చార్జి పీవోగా విధులు నిర్వహించి తనదైన శైలిలో గిరిజన ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఈనెల 4న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడుగురు సబ్‌కలెక్టర్లను బదిలీ చేసింది. పాతవారి స్థానంలో కొత్తగా ఐఏఎస్‌లను సబ్‌కలెక్టర్లగా నియమిస్తూ జీవో జారీచేసింది. పాలకొండ సబ్‌కలెక్టర్‌గా 2022బ్యాచ్‌కు చెందిన పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌ను నియమించింది. ఆయన ఈనెల 11న పాలకొండ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. యశ్వంత్‌కుమార్‌రెడ్డికి ప్రభుత్వం ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా ప్రభుత్వం హోల్డ్‌లో పెట్టింది. పాలకొండ సబ్‌కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగన్నాథ్‌కు కూడా సీతంపేట ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో బాధ్యతలను అప్పగించలేదు. దీంతో సీతంపేట ఐటీడీఏ పీవోగా ప్రభుత్వం కొత్తవారిని నియమిస్తుందా? లేక యశ్వంత్‌కుమార్‌రెడ్డినే రెగ్యులర్ పీవోగా కొనసాగిస్తుందా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

**రెగ్యులర్ పీవోల నియామకానికే మొగ్గు?**

పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏలకు రెగ్యులర్ పీవోలను నియమించేందుకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఇన్‌చార్జిలతోనే నెట్టుకొచ్చిన ఐటీడీఏలకు ఎట్టకేలకు రెగ్యులర్ ఐఏఎస్ అధికారులను నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించనున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీడీఏల్లో ఇన్‌చార్జిల పాలనకు స్వస్తిపలికి రెగ్యులర్ పీవోలుగా ఐఏఎస్‌లను నియమించి గిరిజనాభివృద్ధికి బాటలు వేయాలనే ఆలోచనలో ఉంది. అందులో భాగంగానే ఇంతవరకు రెగ్యులర్ పీవోలను నియమించలేదని విశ్వాసనీయ వర్గాల సమాచారం. రెగ్యులర్ పీవోల నియామకానికి సంబంధించి మరో రెండు రోజుల్లో ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయనున్నట్లు బోగట్టా. ఇదే జరిగితే గిరిజన ప్రాంతాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని గిరిజన సంఘాల నాయకులు, ఆదివాసీలు విశ్వసిస్తున్నారు.

# చించినాడ వారధిపై 18, 21 తేదీల్లో పూర్తిగా ట్రాఫిక్ నిలుపుదల

## దిండి-చించినాడ వారధి


## కోనసీమ కలెక్టర్ ప్రకటన

అమలాపురం, ఆగస్టు 14(సందేశం టైమ్స్): వశిష్ఠ నదిపై ఉభయ గోదావరి జిల్లాల మధ్య దిండి–చించినాడ మధ్య ఉన్న వారధిపై ఈ నెల 18, 21 తేదీల్లో పూర్తిగా ట్రాఫిక్‌ను నిలుపుదల చేస్తున్నట్టు కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ 2 రోజుల పాటు పూర్తిగా ఈ వారధిపై ఎటువంటి వాహనాల రాకపోకలు




ఉండవని స్పష్టం చేశారు. మోటారు సైకిల్‌తో సహా ఏ ఒక్క వాహనం ప్రయాణించడానికి వీలు ఉండదన్నారు. జాతీయ రహదారి 216లో ఉన్న దిండి-చించినాడ మధ్య వారధికి సంబంధించి బేరింగ్ రిప్లేస్‌మెంట్ మరమ్మతుల దృష్ట్యా 2 రోజులు ట్రాఫిక్ నిలుపుదల అనివార్యమైనట్టు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి అథారిటీ అధికారుల, రోడ్డు కాంట్రాక్టరు బేరింగుల కొలతలు, స్లీవ్ స్థానాల ధ్రువీకరణ కోసం వంతెన స్పాన్‌లను ఎత్తివేయాలని ప్రతిపాదించారని, ఆ దిశగా ఈనెల 18, 21 తేదీల్లో ట్రాఫిక్ నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వాహనాల ట్రాఫిక్ మళ్లింపు విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎస్సీ బాలికల వసతిగృహంలో విచారణ



చీమకుర్తి, ఆగస్టు 14(సందేశం టైమ్స్):చీమకుర్తి లోని ఎస్సీ బాలికల వసతి గృహంలో డి ప్యూటీ కలెక్టర్, జిల్లా మైనా ర్టీ సంక్షేమశాఖ అధికారి పార్థసారథి విచారణ జరి పారు. ఇటీవల హాస్టల్‌లో బాలిక జుట్టు కత్తిరించిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మా దిగ సంక్షేమ పోరాటసమితి అధ్యక్షుడు సుజన్‌మాదిగ ఫిర్యాదు మేరకు విచా రణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు విచారణాధికారిని కలిసిన సంఘటనా బాధ్యులు, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. తన విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చప్పిడి వెంగళరావు, జె.ఆంజనేయులు, పేరం శ్రీనివాసరావు, చింతలపాలెం యలమందబాబు తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆదికర్మయోగి’తో గిరిజన ప్రాంతాల్లో మార్పు



పార్వతీపురం, ఆగస్టు 14(సందేశం టైమ్స్): ఆదికర్మయోగి కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మార్పు తేవడానికి శ్రీకారం చుడుతున్నామని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఆదికర్మయోగి బ్లాక్ స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఆదికర్మయోగి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ‘మొదటి దశలో ఆరు మండలాలకు సంబంధించి శిక్షకులు వై.శంకరరావు, పీఎంకెరెడ్డి, డాక్టర్ రమణకుమార్, సోమేశ్వరరావు, చంద్రబాబు, చంద్రమౌళి, రాజశ్రీలకు శిక్షణ అందించాం. సామాజిక భాగస్వామ్యం, అవగాహనతో గ్రామాల్లో అవసరాలను గుర్తిస్తాం. గ్రామస్థాయి అభివృద్ధి ప్రణాళికలను తయారు చేస్తాం. ఇందుకు ఆన్‌లైన్ టూల్‌ను తయారు చేస్తాం. పలువురు స్వచ్ఛంద కార్యకర్తల భాగస్వామ్యంతో గ్రామాల్లో పనులు చేపడతాం.’ అని కలెక్టర్ అన్నారు. పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ మాట్లాడుతూ.. ఆదికర్మయోగి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మనది అనే సొంత భావన ప్రజల్లో ఏర్పడుతుందని అన్నారు. అనంతరం శిక్షణ పొందిన కర్మయోగిలకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ పీఎం జన్మన్ ప్రాజెక్టు అధికారి రిషబ్ చతుర్వేది, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందించాలి



మార్కాపురం, ఆగస్టు 14(సందేశం టైమ్స్):రైతులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నూతన సొసైటీ ప్రెసిడెంట్‌లకు సూచించారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కాపురం, మిట్టమీదిపల్లి సొసైటీ ప్రెసిడెంట్లు జవ్వాజి రామాంజులరెడ్డి, గొలమారి నాసర్‌రెడ్డిలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు, మట్టం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నిండు నిర్లక్ష్యం

- కార్పొరేషన్ అధికారుల అలక్ష్యానికి ముగ్గురు మృతి
- కొత్తపేటలో ఇద్దరు.. గుణదలలో మరొకరు
- వర్షపు నీటిలో కనిపించని మ్యాన్‌హోల్స్, డ్రెయిన్లు
- కొత్తపేట మ్యాన్‌హోల్‌లో పడి టీడీపీ నేత..
- వర్షపునీటిలో పడి మరొకరు..
- గుణదలలో రోడ్డుపై నేలకొరిగిన చెట్టును ఢీకొని..
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- మ్యాన్‌హోల్‌లో మునిగిపోయి.



ఆగస్టు 14(సందేశం టైమ్స్):కొత్తపేట గులాం మొహిద్దీన్ వీధి రోడ్డులో అభివృద్ధి పనులు జరుగుతున్న మ్యాన్‌హోల్‌లో పడి టీడీపీ 53వ డివిజన్ అధ్యక్షుడు, మెడికల్ వ్యాపారి తిరువాయిపాటి మధుసూదన్‌రావు (52) మృతిచెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తిరుమల మెడికల్ ఏజెన్సీ పేరుతో మెడికల్ వ్యాపారం చేస్తున్నారు. 20 ఏళ్ల కిందట టీడీపీలో చేరి క్రియాశీలకంగా ఉంటున్నారు. దీంతో ఆయన్ను పార్టీ 53వ డివిజన్ కమిటీ సెక్రటరీగా నియమించారు. కాగా, 53వ డివిజన్ మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు మరుపిళ్ల తిరుమలేశ్వరరావును నగరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిలో నియమించారు.

# వంతెన నిర్మాణం పూర్తి

బెళుగుప్ప, ఆగస్టు 14(సందేశం టైమ్స్): మండలంలోని గుండ్లపల్లి క్రాస్ సమీపంలోని హగరి నదిపై వంతెన నిర్మాణం పూర్తయింది. మూడేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఆ వంతెన కొట్టుకుపోయింది. దీంతో ఆటోలు.. ఇతర వాహనాల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. గుండ్లపల్లి క్రాస్‌కు చెందిన అనేకమంది హోటళ్లు, కాయలు, పండ్లు, చిరువ్యాపారులు చేసుకుంటూ ఉపాధి పొందేవారు. ఈ వంతెన కొట్టుకొని పోవడంతో వాహనాలు రాక వారు ఉపాధి కోల్పోయినట్లు అయింది. అంతేకాకుండా విద్యార్థులు, ప్రజలు అర కిలోమీట రు నడిచి జాతీయ రహదారి వద్దకు చేరుకొని.. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి నెలకొంది. జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి రాత్రివేళ రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ వంతెనను నిర్మించాలని నాడు అధికారంలో ఉన్న వైసీపీ పాలకులు, నాయకులను గ్రామస్థులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది. తాము అధికారంలోకి వస్తే.. ఈ వంతెనను నిర్మిస్తామని ఎన్నికల ప్రచారంలో పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే.. ఈ వంతెన నిర్మాణానికి మంత్రి కేశవ్ రూ.13 కోట్లు మంజూరు చేయించారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. ప్రస్తుతం వంతెన నిర్మాణం పూర్తయి.. ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

## మురుగు కాలువలోకి వరదనీరు.. మరోసారి నీట మునిగిన పొలాలు



ఉంగుటూరు. ఆగస్టు 14(సందేశం టైమ్స్): ఏలూరు జిల్లా : ఎగువ ప్రాంతాల నుండి వరదనీరు తోకలపల్లి ఉంగుటూరు, నారాయణపురం, అప్పారావుపేట మేజర్ మురుగు కాలవలోకి చేరడంతో నీరు ఉ ,తల్లాపురం, కొల్లేరు గ్రామాల్లో పల్లపు ధృతంగా ప్రవహిస్తోంది. కాలువ గట్టును తాకుతూ ప్రాంతాలు జలమయం అయ్యాయి. నీటి ప్రవాహం ఉంది. దీంతో ఉంగుటూరు మండలం రావులపర్రు వద్ద వరి పొలాలు నీట మునిగాయి. ఇటీవల రావులపర్రు లో సాగునీటి కారణంగా పొలాలు మునిగిపోయాయి. ఇప్పుడు మరోసారి వరద కారణంగా పంట వరదపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



ఎన్టీఆర్ జిల్లా : ఆగస్టు 14(సందేశం టైమ్స్):ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గురువారం ఉదయం విజయవాడ నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సత్యనారాయణపురం, ఎర్రకట్ట, ముత్యాలంపాడు తదితర ప్రాంతాలను ఆయన సందర్శించారు. స్థానికంగా కురిసిన వర్షపు నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి యుద్ధప్రాతిపదికన నీరు ఎక్కడా నిలవకుండా చేసేందుకు నగరపాలక సంస్థ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వివిధ చోట్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు, వాటిలో సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకోవాలని ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. విజయవాడ అర్బన్ పరిధిలో ప్రతి వార్డుకు నియమించిన ప్రత్యేక బృందాలు ఎప్పటికప్పుడు వార్డులో పరిస్థితిని వివరిస్తూ నివేదికలు పంపాలని ఆయన ఆదేశించారు. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. నదికి వెళ్లే మార్గాలు.. వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని ఆదేశించారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ కు 91549 70454 కాల్ చేసి చెప్పేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వెలగలేరు, ఇబ్రహీంపట్నం ఫెర్రీ పాయింట్, పవిత్ర సంగమం తదితర ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. ఆయా ప్రాంతాల నుంచే అధికారులకు ఆదేశాలిచ్చారు.

## బుడమేరు వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఎన్టిఆర్ జిల్లా ఆగస్టు 14(సందేశం టైమ్స్): కొండపల్లి శాంతి నగర్ వద్ద బుడమేరు వరద పరిస్థితినీ గురువారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ పరిశీలన చేశారు. బుడమేరు గండ్లు పరిస్థితినీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో గండి పడి విజయవాడ మునిగిన నేపథ్యంలో ఆయన ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద వచ్చే వరద నీటినీ బట్టి ఇతర బ్రాంచ్ కాల్వలకు నీరు మళ్లించాలనీ, దిగువకు సామర్థ్యం మించి విడుదల చేయొద్దనీ సూచించారు. బుడమేరు వల్ల ఎటువంటి ప్రమాదం రాదని విజయవాడ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేదని, సోషల్ మీడియాలో వచ్చే అనవసర సమాచారం నమ్మొద్దనీ ప్రజలకు సూచించారు.

## నందిగామ నియోజకవర్గంలో భారీ వర్షాలు.. ప్రజల భద్రతపై ఎమ్మెల్యే ఆదేశాలు




ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 14(సందేశం టైమ్స్): ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజల భద్రతకు సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఈమేరకు ఆమె ప్రకటన విడుదల చేశారు. నందిగామ నియోజకవర్గం లోని లోతట్టు ప్రాంతాలు, నదీ తీర ప్రాంతాలు వరద ముప్పుకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సౌమ్య ఫోన్లో అధికారులతో మాట్లాడి ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంట గంటకు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. గ్రామాలలోని చప్టల వద్ద అధికారులు పహారా కాయడంతో పాటు ఎక్కడ ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా, వచ్చే రెండు రోజులపాటు వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లకండని మత్స్యకారులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజలు, పశువులు సురక్షితంగా ఉండేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె హితవు పలికారు.

# పోలవరంలో భూములు మాయం !



ఏలూరు ప్రతినిది, ఆగస్టు 14(సందేశం టైమ్స్): పోలవరంలో భూములు మాయమయ్యాయి. నిర్వాసితుల కోసం సేకరించిన భూముల్లో వెయ్యికి పైగా ఎకరాలు ప్రస్తుతం ఎక్కడున్నాయో..ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియడం లేదు. ప్రజాప్రతినిధులు, పెత్తందార్ల గుప్పిట్లో ఈ భూములు బంధీ అయినందునే రెవెన్యూ అధికారులు సైతం వీటి గురించి నోరు మెదపడం లేదని విమర్శలొస్తున్నాయి. ఇదే నేపథ్యంలో పోలవరం నిర్వాసితుల కోసం మరో ఏడు వేల ఎకరాలు భూసేకరణ చేపట్టాలని ప్రభుత్వం కసరత్తు చేస్తుండటం అనేక సందేహాలకు తావిస్తోంది. పైగా గిరిజనులు సాగు చేస్తున్న భూములనే లక్ష్యంగా చేసుకొని ఈ దఫా భూసేకరణ చేస్తుండటంతో స్థానిక ఆదివాసీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏలూరు జిల్లాలో ఏజెన్సీ మండలాలైన జీలుగుమిల్లి, బుట్టాయగూడెంల్లో గతంలో పోలవరం నిర్వాసితుల కోసం సేకరించిన వెయ్యి ఎకరాల మిగులు భూములు ఏమయ్యాయో రెవెన్యూ అధికారులు గుట్టువిప్పడం లేదు. ఈ భూములను కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ఆధీనంలో పెట్టుకుని అనుభవిస్తున్నట్లు విమర్శలున్నాయి. మిగులు భూముల గురించి జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ అధికారులుగానీ, ఆయా మండలాల తహశీల్దార్లుగానీ నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ భూముల గురించి తేల్చకుండా పూర్వపు తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన పోలవరం నిర్వాసితులను తరలించేందుకు మరోసారి భూ సేకరణకు దిగడం తీవ్ర ఆందోళనలకు దారితీసింది. వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని పోలవరం నిర్వాసితులకు భూమికి భూమి, కాలనీల నిర్మాణం కోసం 2017లో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల్లో పెద్దఎత్తున భూసేకరణ చేపట్టారు. నిర్వాసితులకు కాలనీల నిర్మాణం, భూమికి భూమిపోను ఇంకా దాదాపు వెయ్యి ఎకరాల వరకూ మిగిలాయి. ఈ భూములను నిర్వాసితుల కోసం ఉపయోగిస్తామని అప్పట్లో ఐటీడిఏ అధికారులు ప్రకటించారు. ఇప్పుడు ఆ భూముల గురించి మాట్లాడకుండా చింతూరు, విఆర్‌పురం, కూనవరం మండలాల్లోని 36 గ్రామాల ప్రజలను తరలించేందుకు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో ఏడు వేల ఎకరాలను బలవంతంగా భూసేకరించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందులో 6,700 ఎకరాలు భూమికి భూమి కింద, మరో 400 ఎకరాలు కాలనీలకు అవసరమవుతుందని చెబుతున్నారు. దీంతో, గతంలోని మిగులు భూముల సంగతి తేల్చాలని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. గిరిజనుల సాగులో ఉన్న భూముల సేకరణే లక్ష్యంగా ముందుకు సాగడం ఆందోళన కలిగిస్తోంది.

## రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



నార్పల ఆగస్టు 14(సందేశం టైమ్స్):నార్పల మండలంలోని వివిధ గ్రామాల పరిధిలోని హెచ్.ఎల్.సి., డిస్ట్రిబ్యూటర్ కాలువల పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు. వెంకటాపురం హెచ్ ఎల్ సి బ్రిడ్జి బొందలవాడ ట్యాంక్ మీదుగా, బి.పప్పూరు చిన్న చెరువు, దుగ్గుమర్రి చెరువు అనగా డిస్ట్రిబ్యూటరీ కాలువ 21 నుండి 28 డిస్ట్రిబ్యూటర్ కాలువల వరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.46 లక్షల రూపాయలతో చేపట్టబోయే సాగునీటి కాలువల మరమ్మతుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సాగునీటి పారుదలకు హెచ్.ఎల్.సి. కాలువల్లో ఎలాంటి బండరాళ్లు, వ్యర్థాలు, కంపచెట్లు, పిచ్చి మొక్కలు లేకుండా చేసి, నీరు సక్రమంగా పారేటట్లు చూడాలన్నారు. అంతేకాకుండా కాలువలు వెంబడి పరిశీలించి, లీకేజీ పడే ప్రాంతాలను గుర్తించి, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టలన్నారు. గేట్లు ఏవైనా తుప్పుపట్టి, పాడైన పరిస్థితి లో ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ప్రజలు కూడా నీరు పారే కాలువల గట్లు ఏమైనా దెబ్బతింటే సంబంధించిన సిబ్బందికి సమాచారం అందించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పంటలు పుష్కలంగా పండేలా సాగునీరు అందించడం, రైతుల సంక్షేమమే ఆశయంగా పాలన సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ కమిషనర్ బాలస్వామి



అనంతపురం కార్పొరేషన్ ఆగస్టు 14(సందేశం టైమ్స్): అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, వస్తున్న వర్షాలకు తగిన విధమైన ప్రణాళికలతో పారిశుద్ధ్య పనుల నిర్వహణ జరగాలని కమిషనర్ బాలస్వామి అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక శ్రీనగర్ కాలనీ, రహమత్ నగర్, ప్రభాకర్ స్ట్రీట్, ఆజాద్ నగర్క, ళ్యాణ్ దుర్గం సర్వీస్ రోడ్డు తదితర ప్రాంతాలను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఆ తరువాత బళ్లారి రోడ్డు సర్కిల్ నందు గల అన్న క్యాంటీనను ఉదయం ఆయన తనిఖీ చేశారు. అన్న క్యాంటీనను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నిర్దేశిత సమయంలో ఆహారాన్ని అందించాలని, అల్పాహారం తింటున్న వారితో నేరుగా మాట్లాడి అన్న క్యాంటీన్ నిర్వహకుల సేవలపై ఆరా తీశారు. ప్రజలు అందించే ఆహార విషయంలో స్వచ్ఛత నియమాలు, సమయపాలన కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించడం జరిగినది. తరువాత క్యాంటీన పరిసరాలను పరిశీలించారు. క్యాంటీన్ తో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్యదర్శి కూడా పాల్గొన్నారు.

## అదనపు మోత..!



ధర్మవరం/కొత్తచెరువు,ఆగస్టు 14(టుడే విదుర):విద్యుత చార్జీల మోతతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలు నేటికీ వెంటాడుతున్నాయి. దీంతో బిల్లులు చూసి వినియోగదారులు లబోదిబోమంటున్నారు. సత్యసాయి జిల్లా పరిధిలోని గృహ, వాణిజ్య, పరిశ్రమల సర్వీసులపై ఇంధన సర్దుబాటు, ట్రూఅప్ చార్జెస్, ఈడీ(ఎలక్ట్రిసిటీ డ్యూటీ), ఎఫ్‌పీపీసీఏ (ఫ్యూయెల్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జెస్టమెంట్) చార్జెస్ పేరిట కరెంటు బిల్లు కంటే ఎక్కువగా అదనపు చార్జీలు మోపుతుండడంతో వినియోగదారుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం విద్యుత బిల్లులు ఎనిమిదిసార్లు పెంచింది. వారు చేసిన తప్పిదాల వల్లే ప్రస్తుతం వినియోగదారులపై అదనపు చార్జీలు పడుతున్నాయని విద్యుతశాఖ అధికారుల ద్వారా తెలుస్తోంది. సత్యసాయి జిల్లాలో గృహాల కనెక్షన్లు 5,07,756, వాణిజ్య సముదాయం 50,626, పరిశ్రమలు 8,318, ప్రభుత్వ వాటర్ వర్క్స్ ,వీధిదీపాలకు సంబంధించిన కనెక్షన్లు 13,693 ఉన్నాయి. వ్యవసాయ కనెక్షన్లు 1,32,430 ఉన్నాయి.

## రీసు రమణ కుమార్తె లోకేశ్వరి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





జగ్గంపేట: ఆగస్టు 14(సందేశం టైమ్స్):జగ్గంపేట టౌన్ కు టిడిపి బీసీ నాయకులు రీసు రమణ కుమార్తె లోకేశ్వరి కి బాలిక వీరబాబు కుమారుడు దుర్గాప్రసాద్ తో వివాహ నిశ్చితార్థ వేడుకలు గోకవరం రోడ్డు లోని క్షత్రియ కళ్యాణమండపం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నిశ్చితార్థ వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై నూతన వధూవరులు లోకేశ్వరి, దుర్గా ప్రసాద్ లను దీవించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, తిరుమలరాజు మురళి రాజు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పీ లా మహేష్, కింగం రమణ, కొండ్రోతు శ్రీను, సంధక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో ఉన్న ఈ స్థలం కొంతమంది ఫెన్సింగ్ చేశారు వారి పైన అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకోవాలి



నకరికల్లు ఆగస్టు 14(సందేశం టైమ్స్):మండల కేంద్రమైన నకరికల్లు లో జగనన్న కాలనీ వివాదాస్పదంగా ఉన్న ప్లాట్లు కొంతమంది రాత్రికి రాత్రే ఫినిషింగ్ వేశారు అంటే అధికారులు అని లెక్క లేకుండా చేస్తున్నారు ఇలా ఆక్రమణ పై అధికారులు స్పందించకపోవడం చాలా దారుణమని ఇలాంటి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కొంతమంది కోరుకుంటున్నారు అధికారులు చెప్పిన ఈ విధంగా ఫెన్సింగ్ చేశారంటే అధికారులు వాళ్లని సహకరిస్తున్నారా లేకపోతే అధికారులంటే లెక్క లేదా ఇవి కొంతమందికి అనుమానాలు కలుగుతున్నాయి ఏది ఏమైనా ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## రీసు రమణ కొడుకు దుర్గాప్రసాద్ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట : ఆగస్టు 14(సందేశం టైమ్స్):జగ్గంపేట టౌన్ కు టిడిపి బీసీ నాయకులు రీసు రమణ కుమారుడు దుర్గాప్రసాద్ కి పాలిక వీరబాబు కుమార్తె లోకేశ్వరి తో వివాహ నిశ్చితార్థ వేడుకలు గోకవరం రోడ్డు లోని క్షత్రియ కళ్యాణమండపం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నిశ్చితార్థ వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై నూతన వధూవరులు దుర్గా ప్రసాద్, లోకేశ్వరి లను దీవించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, తిరుమలరాజు మురళి రాజు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పీ లా మహేష్, కింగం రమణ, కొండ్రోతు శ్రీను, సంధక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ప్రతి గ్రామంలో తిరంగా ర్యాలీ నిర్వహిద్దాం




కైకలూరు ం ఆగస్టు 14(సందేశం టైమ్స్): భారత్ మాతాకీ జై 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా మన సైనికుల పరాక్రమ విజయానికి గర్వంతో మన ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవే వేద్దా%శీ% ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుదాం తిరంగా ర్యాలీని భారత్ మాతాకీ జై జై అని నినాదంతో ప్రతి గ్రామంలో నిర్వహిద్దాం

## అప్రజా స్వామిక విజయంపై ఇంత రాద్ధాంతం అవసరమా కటికల



కనిగిరి ఆగస్టు 14(సందేశం టైమ్స్):అప్రజాస్వామికంగా ప్రజలు ఎవరిని ఓటు హక్కు వినియోగించుకోకుండా నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లను తీసుకుని వచ్చి దొంగ ఓట్లు వేసుకొని పులివెందులలో గెలిచామనడం హేయమని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం ఖూనీ జరుగుతున్న ఎన్నికల కమిషన్ రాష్ట్ర పోలీస్ యంత్రాంగం చూస్తూ ఉండిపోతున్నాయని అన్నారు మొన్న జరిగిన పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలు పోలీసులను తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కాళ్లు పట్టుకొని వేడుకోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా హక్కుల పరిరక్షణ ఎటువైపు దారితీస్తుందన్న సందేహం వ్యక్తం అవుతుందని రాష్ట్ర యస్ సి సెల్ కటికల వెంకటరత్నం అన్నారు ఇకనైనా టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయకుండ ప్రజలకు మేలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో లో అప్రజాస్వామిక విజయాన్ని ప్రజలవరు స్వాగతించడం లేదని ఆయన తెలిపారు పులివెందుల ఒంటిమిట్టలో ఎన్నికలను రద్దుచేసి కేంద్ర బలగాలతో ఎన్నిక నిర్వహించాలని ఆయన కోరారు

## ఎడ్ల బాబు ప్రసన్న వివాహ వేడుకలు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు



కనిగిరి ఆగస్టు 14(సందేశం టైమ్స్):సిఎస్ పురం మండలంలోని ముల్లపాడు గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు ఎడ్ల మోషే తన తమ్ముడు వివాహానికి బాబు ప్రసన్నల వివాహ వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించిన కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజ్ మాదిగ సిఎస్పురం మండల ఎంఆర్పిఎస్ నాయకులు బలబద్ర శ్రీను మాదిగ బలబద్ర రాంబాబు మాదిగ బలబద్ర రమేష్ టిడిపి వార్డ్ నెంబర్ బలబద్ర రవి మరియు పలువురు రాజకీయ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొనడం జరిగినది బంధుమిత్రులతో శ్రేయోభిలాషులతో స్నేహితులతో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇరువురి దంపతులకు గౌరవనీయులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరఫున మాదిగ రిజర్వేషన్ పోరాటతో సమితి తరపున వివాహ వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త నిమ్మల లోకేష్ కు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ





ఆగస్టు 14(సందేశం టైమ్స్):తడ మండలం ప్రతినిధి తిరుపతి జిల్లా తడ మండలంలోని పులివెంద్ర గ్రామంలోని నిమ్మల లోకేష్ హఠాత్ మరణం పై స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిమ్మల లోకేష్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడని, లోకేష్ చేపట్టిన యువగల పాదయాత్రలో పాల్గొని యువకులను ఉత్తేజపరిచారని, గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వాడని తెలిపారు. లోకేష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావును సన్మానించిన టిడిపి నేతలు



ఆగస్టు 14(సందేశం టైమ్స్):నాయుడుపేట ప్రతినిధి తిరుపతి జిల్లా నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నానాబాల సుబ్బారావు ను గురువారం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్డులో గల నానబాల సుబ్బారావు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలసిన తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిరదవాడ నారాయణ, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లాం రవి,జిల్లా యువత అధికార ప్రతినిధి మిడతా సూరి బాబు,పట్టణ యువత నాయకులు సాయి రామ్ చౌదరి లు నానబాల సుబ్బారావు కు శాలవాలు కప్పి,పూలమాలలు వేసి, సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్గా నియమితులైన నానబాల సుబ్బారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు షణ్ముగం మృతి



ఆగస్టు 14(సందేశం టైమ్స్): డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో సోలార్ విద్యుత్ ఘాతానికి గురై యువకుడు శ్రీరామ్ షణ్ముగం(32) మృతి చెందారు. ఈ ప్రమాద సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది.వివరాలు ఇలా మదనంబేడులో నివసిస్తున్న నాదముని కుమారుడు శ్రీరామ్ షణ్ముగం సాగులో ఉన్న పంటకు నీరు పార్చేందుకు పొలాల వద్దకు బుధవారం సాయంత్రం వెళ్లారు.ఈ నేపథ్యంలో నీటి పంపింగ్ కోసం సోలార్ను ఆన్ చేయడానికి దగ్గరకు వెళ్ళగానే అనుకోకుండా సోలార్ ఫెన్సింగ్ పై పడ్డారు.దీంతో సోలార్ ఫెన్సింగ్లో చిక్కుకొని సోలార్ విద్యుత్ ఘాతానికి గురై యువకుడు షణ్ముగం మృతి చెందారు.ఈ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో షణ్ముగం మృత్యువాత పడ్డారు.కాగా మూడు నాలుగు గంటలు గడిచిన పొలాల వద్దకు వెళ్లిన షణ్ముఖం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల వద్దకు వెళ్లారు.సోలార్ ఫెన్సింగ్ పై పడి ఉన్న షణ్ముఖంను గుర్తించారు.మృతి చెందిన షణ్ముగంకు ఒక కుమారుడు ఉన్నట్టు బంధువులు చెప్పారు.




# క్రీడావార్తలు




## రిజ్వాన్.. ఇదెక్కడి బ్యాటింగ్.. ఎలా అవుటయ్యాడో చూడండి..



దాదాపు 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌పై వన్డే సిరీస్‌ను గెలుపొంది వెస్టిండీస్ టీమ్ చరిత్ర సృష్టించింది (%ఖుని జం ఔ×%). వెస్టిండీస్‌లో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో విండీస్ టీమ్ 2-1 తేడాతో పాకిస్థాన్ జట్టుపై గెలుపొందింది. బ్రియాన్ లారా స్టేడియంలో జరిగిన మూడో వన్డేలో పాక్ ఘోర ఓటమిని చవిచూసింది. 295 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయి 200 పైచిలుకు పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ బ్యాటింగ్ తీరు తీవ్ర విమర్శల పాలవుతోంది. రెండో మ్యాచ్‌లో పరుగులేమీ చేయకుండానే ఔటైన రిజ్వాన్ మూడో మ్యాచ్‌లో తానెదుర్కొన్న తొలి బంతికే బౌల్డ్ అయ్యాడు. అయితే ఆ అవుటైన విధానం మాత్రం చాలా మందికి ఆగ్రహం కలిగిస్తోంది. ఆఫ్ స్టంప్‌నకు కొద్దిగా అవతల వేసిన బంతిని ఆడకుండా వదిలేయడంతో అది కొద్దిగా స్వింగ్ అయి వికెట్లను గిరాటేసింది. చాలా సులభంగా ఆడాల్సిన బంతిని ఆడకూడదని రిజ్వాన్ భావించడం చాలా మందికి ఆగ్రహం తెప్పిస్తోంది ఈ సంవత్సరంలోనే ఇది చెత్త అవుట్ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. ఆ బంతి ఇన్‌స్వింగర్ అని బౌలర్ కూడా అర్థం చేసుకొని ఆడతాడని కొందరు కామెంట్లు చేశారు. రిజ్వాన్ బ్యాటింగ్ చాలా దారుణంగా ఉందని పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిజ్వాన్ చాలా చీప్‌గా అవుటయ్యాడని మరొకొందరు విమర్శించారు.

## పాక్ జట్టు నిండా స్వార్థపరులే..
## గెలవాలనే కోరిక లేదు.. షోయెబ్ అక్తర్ ఆగ్రహం




పాకిస్థాన్ క్రికెట్ జట్టుపై అభిమానులే కాదు.. ఆ జట్టు మాజీ ఆటగాళ్లు కూడా తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. వెస్టిండీస్ చేతిలో పాకిస్థాన్ దారుణ పరాజయాన్ని ఎదుర్కొంది మూడో వన్డేలో 200 పైచిలుకు పరుగుల తేడాతో పాక్ ఓటమి చవిచూసింది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజామ్ ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఆ జట్టు ప్రదర్శనపై మాజీ బౌలింగ్ లెజెండ్ షోయెబ్ అక్తర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ జట్టులో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించాడు.'మా సమయంలో కేవలం ఒక్కరి పైనే ఆధారపడి ఆడేవాళ్లం కాదు. జట్టంతా సమష్టిగా ఆడి ట్యాలెంట్ ప్రదర్శించాలని చూసేవాళ్లం. ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర సమర్థంగా పోషించడానికే చూసేవారు. కానీ, ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ జట్టు పరిస్థితి మారిపోయింది. గత పదేళ్లుగా ప్రతి ఒక్క ఆటగాడూ తన స్వలాభం కోసమే ఆడుతున్నాడు. జట్టు ప్రయోజనాలను పక్కనపెట్టి తమ వ్యక్తిగత సగటును పెంచుకోవడానికే చూస్తున్నారు. జట్టు గెలవాలనే కోరిక ఎవరిలోనూ కనిపించలేద'ని అక్తర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.


'పాకిస్థాన్ క్రికెట్ మెరుగుపడాలంటే జట్టు పరిస్థితిలో మార్పు రావాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా జట్టు గెలుపు కోసం ఆలోచించాలి. బంతి స్వింగ్ అవుతున్నప్పుడు ఆ పరిస్థితులుకు అనుగుణంగా ఆటతీరును మార్చుకోవాలి. మీరేమీ రావల్పిండి పిచ్‌పై ఆడడం లేదు. మీరు వెళ్లిన ప్రతిచోటుకు రావల్పిండి పిచ్‌ను తీసుకెళ్లలేం కదా' అని అక్తర్ వ్యాఖ్యానించాడు.

## భారత షట్లర్లకు కఠిన డ్రా




పారిస్: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్పులో భారత షట్లర్లకు కఠిన సవాళ్లు ఎదురు కానున్నాయి. ఈ నెల 25 నుంచి 31 వరకు జరిగే మెగా టోర్నీ డ్రాను బుధవారం విడుదల చేశారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్‌కు తొలి రౌండ్‌లోనే వరల్డ్ నెం:1 షి యు కి (చైనా) రూపంలో గండం ఎదురుకానుంది. పారిస్ ఒలింపిక్స్ సెమీసలో ఓటమి తర్వాత లక్ష్య సేన్ మళ్లీ పుంజుకోలేకపోయాడు. 2021 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో సేన్ కాంస్యం సాధించాడు. మరో భారత షట్లర్ హెచ్‌ఎస ప్రణయ్ కూడా ఫామ్‌లో లేడు. తొలి రౌండ్ గట్టెక్కినా.. రెండో రౌండ్‌లో వరల్డ్ నెం:2 ఆండ్రెస్ అంటాన్‌సెన్ రూపంలో ముప్పు పొంచి ఉంది. కాగా, 2019 చాంపియన్ పీవీ సింధు మాత్రమే మహిళల సింగిల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. తొలి రౌండ్‌లో కలోయనా నల్‌బంటోవా (బల్గేరియా)తో సింధు తలపడనుంది. ఫామ్ కోసం తంటాలు పడుతున్న సింధు.. ప్రీక్వార్టర్స్‌లో రెండో సీడ్ వాంగ్ జి యి (చైనా)ను ఢీకొనాల్సి రావచ్చు. ఈ టోర్నీలో సింధు స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది. ఈ ఏడాది ఇండియా ఓపెన్ క్వార్టర్స్ చేరడమే సింధు అత్యుత్తమ ప్రదర్శన. కాగా, పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి జంటకు తొలి రౌండ్ బై లభించింది. మహిళల డబుల్స్‌లో ట్రీసా జాలీ-గాయత్రి జోడీ టోర్నీ నుంచి తప్పుకోగా.. రితుపర్ణ-శ్వేతపర్ణ, ప్రియ కొన్‌జెంగ్‌బమ్-శ్రుతి మిశ్రా జంటలు బరిలో నిలవనున్నాయి. మిక్స్‌డ్‌లో రుత్విక గద్దె-రోహన్ కపూర్, ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయాలు ఆడనున్నాయి.


## సచిన్ కొడుకు అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం..
## అమ్మాయి ఎవరో తెలుసా?




మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. 25 సంవత్సరాల అర్జున్‌కు ఎంగేజ్‌మెంట్ అయినట్టు వార్తలు వస్తున్నాయి ముంబైకు చెందిన బడా వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సాన్యా చందోక్ తో అర్జున్ నిశ్చితార్థం అయినట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు మాత్రవే హాజరయ్యారని సమాచారం.రెండు కుటుంబాల సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అర్జున్, సాన్యా చందోక్ ఉంగరాలు మార్చుకున్నట్టు సమాచారం. అయితే ఈ వేడుక గురించి టెండూల్కర్ కుటుంబ సభ్యులు మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ముంబైలోని బడా వ్యాపారవేత్త అయిన రవి ఘాయ్ మనుమరాలే ఈ సాన్యా చందోక్. రవి ఘాయ్ కుటుంబం ముంబైలోని హాస్పిటాలిటీ రంగంలో ఉంది. వీరికి ఇంటర్ కాంటినెంటల్ మెరైన్ డ్రైవ్ హోటల్‌తో పాటూ బ్రూక్లిన్ క్రీమరీ ఐస్‌క్రీమ్ వ్యాపారం, ఇంకా పలు ఇతర బిజినెస్‌లు కూడా ఉన్నాయి.

ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో గోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్ జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఎంతగానో కష్టపడుతున్నాడు. లెఫ్టార్మ్ పేసర్, బ్యాటర్ అయిన అర్జున్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 37 వికెట్లు తీసి, 532 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్‌కు తుది జట్టులో చోటు దక్కడం లేదు. ఇప్పటివరకు 24 టీ-20లు ఆడిన అర్జున్ 27 వికెట్లు తీసి 119 పరుగులు చేశాడు.

## కామన్వెల్త్ క్రీడల బిడ్ దాఖలుకు ఐవోఏ గ్రీన్ సిగ్నల్




న్యూఢిల్లీ: కామన్వెల్త్ క్రీడల (2030) నిర్వహణ కోసం బిడ్‌లు దాఖలు చేయడానికి భారత ఒలింపిక్ సంఘం (ఐవోఏ) అధికారికంగా ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం)లో ఈ నిర్ణయం తీసుకొంది. అహ్మదాబాద్ వేదికగా 2030 క్రీడల నిర్వహణ కోసం ఆసక్తి వ్యక్తీకరణ లేఖను భారత్ ఈపాటికే అందజేసింది. అయితే, ఫైనల్ బిడ్‌ను ఈనెల 31లోపు దాఖలు చేయాల్సి ఉంది. నవంబరులో ఆతిథ్య హక్కులను ఖరారు చేయనున్నారు. భారత్‌కు పతకాల పంట పండించే అన్ని క్రీడా విభాగాలతో గేమ్స్‌ను సమగ్రంగా నిర్వహించాలనుకొంటున్నట్టు ఐవోఏ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ క్రీడల నిర్వహణ కోసం రేసులో ఉన్న కెనడా తప్పుకోవడంతో.. భారత్‌కే ఆతిథ్య హక్కులు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 2010 క్రీడలకు ఆతిథ్యమిచ్చిన ఢిల్లీతోపాటు భువనేశ్వర్‌ను కూడా పోటీల నిర్వహణకు పరిశీలిస్తున్నట్టు ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉష తెలిపింది. 2026 గ్లాస్గో క్రీడలను నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. ఖర్చు నియంత్రణలో భాగంగా హాకీ, రెజ్లింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్ లాంటి అంశాలను తొలగించారు. అయితే, భారత్ ఆతిథ్యమిచ్చే క్రీడల్లో మాత్రం అన్నింటికీ చోటు కల్పించాలనుకొంటున్నారు. దేశవాళీ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖోకు కూడా స్థానం కల్పించే అవకాశాలున్నాయని ఐవోఏ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ చౌబె చెప్పాడు.

## గుల్వీర్ తన రికార్డును తానే



న్యూఢిల్లీ : గుల్వీర్ సింగ్ పురుషుల మూడు వేల మీటర్ల రేస్‌లో తన జాతీయ రికార్డును తానే అధిగమించాడు. మంగళవారం రాత్రి బుడాపెస్ట్‌లో జరిగిన హంగేరియన్ అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీలో గుల్వీర్ 7 నిమిషాల 34.49 సె.లలో గమ్యం చేరి ఐదో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏడు నిమిషాల 38.26 సె.లలో నెలకొల్పిన గత జాతీయ రికార్డును గుల్వీర్ అధిగమించాడు. కాగా..పురుషుల ఐదు వేల మీటర్లు, 10 వేల మీటర్ల జాతీయ రికార్డులు కూడా 27 ఏళ్ల గుల్వీర్ పేరిటే ఉండడం విశేషం.

## అర్జున్‌కు ఇంకో డ్రా

చెన్నై: తెలుగు జీఎం అర్జున్ ఇరిగేసికి చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నీలో వరుసగా మూడో డ్రా ఎదురైంది. బుధవారం జరిగిన ఏడో రౌండ్ గేమ్‌లో జీఎం అనీష్ గిరి (నెదర్లాండ్స్)తో అర్జున్ పాయింట్ పంచుకొన్నాడు. తెల్లపావులతో ఆడిన ఇరిగేసి 35 ఎత్తుల అనంతరం డ్రాకు అంగీకరించాడు.

# బిజినెస్



## UPIలో కొత్త మార్పు.. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ కట్..!




డిజిటల్ చెల్లింపులు చేసే యూజర్లకు కీలక హెచ్చరిక. యూపీఐ ద్వారా నగదు సేకరించే అవకాశం కలిగించే 'కలెక్ట్ రిక్వెస్ట్' ఫీచర్ అక్టోబర్ 1,2025 తర్వాత ఇక కనిపించదు. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవల ఓ సర్క్యులర్ జారీ చేసింది. బ్యాంకులు, పేమెంట్ యాప్స్ (ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, ఇతర యాప్స్), యూపీఐ పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు.. తమ సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను అక్టోబర్ 1 లోపు అప్డేట్ చేయాలని ఎన్‌పీసీఐ ఆదేశించింది.యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లోని పీర్-టు-పీర్ 'కలెక్ట్ రిక్వెస్ట్' ఫీచర్‌ను అక్టోబర్ 1, 2025 నుండి నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. యూపీఐ చెల్లింపుల్లో ఆర్థిక మోసాలను నిరోధించడమే లక్ష్యంగా ఈ మార్పుకు నాంది పలికింది. 'కలెక్ట్ రిక్వెస్ట్' లేదా 'పుల్ ట్రాన్సాక్షన్' ద్వారా ఏ వినియోగదారుడైనా మరొకరి నుంచి డబ్బు అడగవచ్చు. అయితే, ఈ ఫీచర్‌ద్వారా ఇటీవల కొందరు కేటుగాళ్లు మోసాలు చేస్తుండడం ఎన్‌పీసీఐ దృష్టికి వచ్చింది. డబ్బులు రావాలన్న నెపంతో పంపించి.. ఎంటర్ చేయగానే డబ్బులు నొక్కేస్తున్న ఘటనలు పెరిగాయి. దీనికి విరుగుడుగా 2019లో ఎన్‌పీసీఐ ట్రాన్సాక్షన్లపై రూ.2000 గరిష్ఠ పరిమితి విధించింది. కానీ మోసాలు ఆగకపోవడంతో ఇప్పుడు ఈ ఫీచర్‌ను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది.ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి యూపీఐ ఫీచర్ 'కలెక్ట్ రిక్వెస్ట్' మాయమవుతుంది. యూపీఐలో సేవలు అందుబాటులో ఉండవు. ఎవరూ ఈ ఫీచర్‌ను ఉపయోగించలేరు. యాప్‌లు ఈ సదుపాయాన్ని పూర్తి స్థాయిలో తొలగించి (మరొకరినుంచి డబ్బులు కోరే విధానం) పూర్తిగా నిలిపివేస్తాయి. కాబట్టి, ఇకపై'సర్, మీ ఖాతాలో రూ. 10000 క్యాష్‌బ్యాక్ వచ్చింది. దాన్ని పొందడానికి మీ యాప్‌లో వచ్చిన అభ్యర్థనను ఆమోదించండి..' అంటూ మీకు కాల్ వస్తే జాగ్రత్తగా ఉండండి!.

## చాట్ జీపీటీ బంపర్ ఆఫర్.. రూ. 399కే పెయిడ్ వర్షన్





చాట్ జీపీటీ గో, చాట్ జీపీటీ ప్లస్, చాట్ జీపీటీ ప్రో. చాట్ జీపీటీ ప్లస్ కోసం నెలకు ఏకంగా 2500 రూపాయల దాకా చెల్లించాల్సి ఉంటుంది. చాట్ జీపీటీ ప్రో కోసం ఏకంగా 25 వేల దాకా చెల్లించాల్సి ఉంటుంది.

ప్రస్తుతం అన్ని రంగాల్లో ఏఐ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. మరీ ముఖ్యంగా చాట్ జీపీటీ 'అల్లాద్దిన్ అద్భుత దీపం'లా మారిపోయింది. జనాలు చాట్ జీపీటీ మీదే ఎక్కువ ఆధారపడుతున్నారు. అయితే, చాట్ జీపీటీ ఫ్రీ వర్షన్‌ను కొంత వరకు మాత్రమే వాడుకోగలం. ఫ్రీ వర్షన్‌లో ప్రతీ టాస్క్‌కు లిమిట్ ఉంది. చాట్ జీపీటీ సత్తా ఏంటో చూడాలంటే.. పెయిడ్ వర్షన్ వాడాల్సిందే. చాట్ జీపీటీ పెయిడ్ వర్షన్ మూడు ప్లాన్లలో అందుబాటులో ఉంది.చాట్ జీపీటీ గో, చాట్ జీపీటీ ప్లస్, చాట్ జీపీటీ ప్రో. చాట్ జీపీటీ ప్లస్ కోసం నెలకు ఏకంగా 2500 రూపాయల దాకా చెల్లించాల్సి ఉంటుంది. చాట్ జీపీటీ ప్రో కోసం ఏకంగా 25 వేల దాకా చెల్లించాల్సి ఉంటుంది. చాట్ జీపీటీ ఇండియన్ కస్టమర్స్‌ను దృష్టిలో పెట్టుకుని 'చాట్ జీపీటీ గో' ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్‌ను కొత్తగా లిస్టులో కూడా చేర్చింది. కేవలం 399 రూపాయలకే ఫ్రీ వర్షన్ కంటే బెటర్ టాస్కులను చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఇండియాలో ధరల టెస్టులో భాగంగా కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది.

చాట్ జీపీటీ గో ఫీచర్స్

చాట్ జీపీటీ గో .. ఫ్రీ ప్లాన్ కంటే కొంచెం బెటర్ అనే చెప్పాలి. ఫ్రీ ప్లాన్ లాగానే ఇందులో కూడా జీపీటీ 5 ను యాక్సెస్ చేసుకునే అవకాశం ఉంది. మెసేజెస్, అప్‌లోడ్స్ లిమిట్స్ పరిమితి ఫ్రీ ప్లాన్ కంటే కొంచెం బెటర్‌గా ఉంటుంది. ఎక్కువ మొత్తంలో ఫొటోలను జనరేట్ చేసుకోవచ్చు. రీసెర్చ్ విషయంలో మాత్రం లిమిట్ ఉంది. డేటా ఎక్కువ రోజులు స్టోర్ అయి ఉంటుంది. డెటా అనాలసిస్‌కు కూడా స్కోప్ ఎక్కువగా ఉంటుంది. తక్కువ ధరలు పెడితే ఇండియాలో ఎక్కువ మంది సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటారని ఓపెన్ ఏఐ భావిస్తోంది. ఇందులో భాగంగానే ప్లాన్ల ధరల్ని ఇండియన్ కరెన్సీలో ఉంచుతోంది.

## సచిన్ కాబోయే కోడలు సానియా చందోక్ సంపాదన, ఆస్తి ఎంతో తెలుసా..



బాలీవుడ్, వ్యాపార రంగాల్లో నిత్యం ఏదో కొత్త చర్చ జరుగుతూనే ఉంటుంది. తాజాగా సచిన్ కుమారుడు అర్జున్?కి, ముంబైకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రవి ఘాయ్ మనవరాలు సానియా చందోక్‌తో నిశ్చితార్థం జరిగిందని వార్తలు వస్తున్నాయి. అయితే సానియా వృత్తి ఏంటి? ఎంత సంపాదిస్తారనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ గురించి అందరికీ తెలిసిందే. ఇప్పుడు తన నిశ్చితార్థం వార్తతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాడు. అర్జున్ ముంబైలోని ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సానియా చందోక్‌తో నిశ్చితార్థం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది తెలిసిన సచిన్ అభిమానులు సానియా గురించి, ఆమె కుటుంబం గురించి తెలుసుకోవడానికి గూగుల్‌లో వెతకడం మొదలుపెట్టారు. సానియా చందోక్ ఎవరు, ఆమె ఏం చేస్తుంది, ఎంత సంపాదిస్తారనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.సానియా చందోక్ ఏం చేస్తారు.సానియా చందోక్‌కి పెంపుడు జంతువులంటే ఇష్టం. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పూర్తి చేసిన సానియా, చదువు తర్వాత తన ప్యాషన్‌ను ఫాలో అయింది. ఆమె ముంబైలో మిస్టర్ పావ్స్ పెట్ స్పా స్టోర్ అనే లగ్జరీ పెట్ స్పాను స్థాపించింది. ఈ స్పా సెంటర్‌లో కుక్కలు, పిల్లులకు సేవలను అందిస్తుంది. గ్రూమింగ్, స్పా, కొరియన్, జపనీస్ థెరపీలతో పెంపుడు జంతువులకు స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇస్తారు. ఇది భారత్‌లో మొదటి లగ్జరీ పెట్ స్పా అని చెప్పొచ్చు.

## సంక్షోభం నుంచి సంపద వైపు పాకిస్తాన్.. సూపర్ రిచ్ అవుతుందా




ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ (రూ.43,72,02,00,00,00,000) విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయట. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

ఖనిజ సంపద ఎక్కడుంది?

పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు.

## గుడ్ న్యూస్.. తగ్గిన బంగారం ధర.. ఈ రోజు మీ నగరంలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం ధరలు ఇటీవల ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అయ్యాయి . అయితే ప్రస్తుతం మళ్లీ క్రమంగా కిందికి దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్ట్ 14న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 01, 340కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 890కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా తగ్గింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 040కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 890కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

## ఎస్‌బీఐ ఐఎంపీఎస్ ఛార్జీలు పెంపు

న్యూఢిల్లీ: వడ్డీయేతర ఆదాయం పెంచుకునే ప్రయత్నంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఆగస్టు 15 నుంచి ఇమీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) ఛార్జీలను సవరిస్తోంది. ఈ సవరణ ఆన్‌లైన్ చెల్లింపులకు ఒకలా, బ్రాంచ్ నెట్‌వర్క్ ద్వారా చేసే చెల్లింపులకు ఒకలా ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఇప్పటి వరకు ఉన్న ఉచిత ఐఎంపీఎస్ చెల్లింపుల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25,000కు కుదించారు. ఆగస్టు 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.25,000 నుంచి రూ.లక్ష వరకు జరిగే ఐఎంపీఎస్ చెల్లింపులపై రూ.2ంజీఎసటీ, రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు జరిగే చెల్లింపులపై రూ.6ంజీఎసటీ, రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు జరిగే చెల్లింపులపై రూ.10ంజీఎసటీ వసూలు చేయనున్నట్టు ఎస్‌బీఐ తెలిపింది. ఇక బ్రాంచిల ద్వారా జరిగే ఐఎంపీఎస్ చెల్లింపులపై వసూలు చేసే ఛార్జీల్లో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ఎప్పటిలానే ఈ చెల్లింపులపై కనిష్ఠంగా రూ.2ంజీఎసటీ, గరిష్ఠంగా రూ.20ంజీఎసటీ వసూలు చేస్తారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006